క్లుప్తంగా

వైఎస్సార్ బీమా సాయం అందజేత



మృతుడి కుటుంబానికి నగదు అందజేస్తున్న దృశ్యం

కొలిమిగుండ్ల: మండల కేంద్రం కొలిమిగుండ్లకు చెందిన బలిపి చంద్ర అనారోగ్యంతో బుధవారం తెల్లవారు జామున మృతి చెందాడు. సహజ మరణం పొందడంతో వైఎస్సార్ బీమా పథకం కింద అంత్యక్రియల నిమిత్తం తక్షణ సాయంగా రూ.10వేలను మృతుడి కుటుంబ సభ్యులకు ఎంపీడీఓ సుబ్బరాజు సర్పంచ్ శివరాముడు, ఎంపీటీసీ సభ్యుడు వెంకట రమణ, వైఎస్సార్‌సీపీ నాయకుడు పేరం నందకిషోర్‌రెడ్డితో కలిసి అందజేశారు. కార్యక్రమంలో ఏపీఓ గంగన్న, పంచాయితీ కార్యదర్శి భాస్కర్‌రావు, వెల్ఫేర్ అసిస్టెంట్స్ ఇజ్రాయెల్, ఈశ్వర్ నాయక్, వలంటీర్ శిరీష తదితరులు పాల్గొన్నారు.

అసిస్టెంట్ నర్సింగ్ సహాయకుల శిక్షణకు దరఖాస్తు చేసుకోండి

బేతంచెర్ల: పట్టణంలోని శేషారెడ్డి ఉన్నత పాఠశాలలో ఏపీ స్కిల్ డెవలెప్‌మెంట్ ఆధ్వర్యంలో డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ సహకారంతో రెండు నెలల పాటు జనరల్ డ్యూటీ అసిస్టెంట్ నర్సింగ్ సహాయకుల ఉచిత శిక్షణకు 18 నుంచి 35 ఏళ్లలోపు యువతులు దరఖాస్తు చేసుకోవాలని సెంటర్ కోఆర్డినేటర్ బంగీ శిరీష బుధవారం తెలిపారు. శిక్షణ పూర్తయ్యాక ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. ఏప్రిల్ 10వ తేదీలోగా శిక్షణకు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

ఆధార్ సేవలను సద్వినియోగం చేసుకోండి



ఆధార్ పత్రం అందజేస్తున్న ఎంపీడీఓ

కొలిమిగుండ్ల: ప్రజల సౌకర్యార్థం ప్రభుత్వం ప్రతినెలా మొబైల్ ఆధార్ కేంద్రాలను ఏర్పాటు చేస్తుందని, సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ సుబ్బరాజు తెలిపారు. బుధవారం అంకిరెడ్డిపల్లె మెయిన్ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన ఆధార్ సెంటర్‌ను తనిఖీ చేశారు. ఆధార్ పత్రాలను ప్రజలకు అందజేశారు. కార్యక్రమంలో ఈఓఆర్డీ తాహీర్‌హుశేన్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సుబ్రహ్మణ్యం, వైస్ ఎంపీపీ దస్తగిరి, పంచాయతీ కార్యదర్శులు భాస్కర్‌రావు, సింధూజ తదితరులు పాల్గొన్నారు.

డ్యాన్స్ పోటీల్లో తుగ్గలికి మొదటి బహుమతి

బేతంచెర్ల: పట్టణంలోని డీజె మధు డ్యాన్స్ స్టూడియో మొదటి వార్షికోత్సవం సందర్భంగా స్టేట్ లెవల్ డాన్స్ పోటీలను నిర్వహించారు. పోటీలకు జడ్జిగా డీ14 అండ్ 15 కొరియోగ్రాఫర్ సోమేష్ మాస్టర్ వ్యవహరించారు. వైజాగ్, తిరుపతి, హైదరాబాద్, తుగ్గలి, బళ్లారి, వనపర్తి తదితర ప్రాంతాల నుంచి 20 గ్రూప్ డ్యాన్స్, 40 సోలో డాన్స్ కళాకారులు పాల్గొన్నాయి. మొదటి, రెండవ, మూడవ బహుమతులను తుగ్గలి, బళ్లారి, వనపర్తి గ్రూపులు కైవసం చేసుకున్నాయి.

31 న జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు

బేతంచెర్ల: పట్టణంలోని సంజీవనగర్ కాలనీలో వెలసిన ఆంజనేయస్వామి ఆలయంలో గురువారం శ్రీరామ నవమి వేడుకలలో భాగంగా గురువారం సీతారాముల కల్యాణం నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఉత్సవాలను పురస్కరించుకుని 31వ తేదీ జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గురువారం సాయంత్రంలోగా రూ.500 ఎంట్రీఫీజు చెల్లించి జట్టు పేరు నమోదు చేసుకోవాలన్నారు. అలాగే ఏప్రిల్ 1వ తేదీన గిలక బండి పందెం, తాడు పందెం పోటీలు నిర్వహిస్తామన్నారు.

పంచాయతీ వేలం పాటల ఆదాయం రూ. 10.78 లక్షలు

బేతంచెర్ల: నగర పంచాయతీలోని బండ్లమెట్ట, సంతమార్కెట్, మటన్ మార్కెట్‌కు బుధవారం బహిరంగ వేలం పాటలు నిర్వహించారు. కమిషనర్ రమేష్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేలం పాటలో సంతమార్కెట్ నాగేశ్వర్‌రెడ్డి రూ.10.78 లక్షలు పాడారు. బండ్ల మెట్ట, మటన్ మార్కెట్ వేలం పాటలకు ఎవ్వరు ముందుకు రాకపోవడంతో 31వ తేదీకి వాయిదా వేసినట్లు కమిషనర్ రమేష్ బాబు తెలిపారు.

31న బండలాగుడు పోటీలు

డోన్ రూరల్ : మండల పరిధిలోని గోసానిపల్లి గ్రామంలో శ్రీ సీతారామచంద్ర స్వామి కల్యాణ మహోత్సవం సందర్భంగా ఈనెల 31న న్యూ క్యాటగిరీ ఎద్దులకు బండలాగుడు పోటీలు నిర్వహిస్తున్నట్లు గ్రామ పెద్దలు తెలిపారు. విజేత వృషభాల యాజమాన్యాలకు రూ. 40 వేలు, రూ. 30 వేలు, రూ. 20 వేలు, రూ.10 వేలు, రూ. 5వేలు చొప్పున నగదు బహుమతులు అందజేస్తామన్నారు.

ఇంటింటికీ తాగునీరు!

- రేకులకుంట, సోంపురం గ్రామాల్లో వందశాతం పనులు పూర్తి
- సంతృప్తి వ్యక్తం చేసిన అధికారయంత్రాంగం
- త్వరలో ప్రారంభించనున్న మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి



రేకులకుంట గ్రామంలో మంచినీటి కుళాయిలను పరిశీలిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు (ఫైల్)

డోన్ : ప్రజా సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారు. ప్రజల వద్దకే పాలన ధ్యేయంగా సచివాలయ, వలంటీర్ వ్యవస్థలను తీసుకొచ్చిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అందరి మన్ననలు పొందుతోంది. సచివాలయాలకు అనుబంధంగా రైతుభరోసా కేంద్రాలను ఏర్పాటు చేసి నేరుగా రైతన్నకు సేవందిస్తున్న విషయం తెలిసిందే. మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించిన ప్రభుత్వం సీసీ రోడ్లు, పొలాల రస్తాలు నిర్మిస్తూ ఏళ్లతరబడి నెలకొన్న ఇబ్బందులను తొలగిస్తుంది కూడా. ఈ నేపథ్యంలో నీటి సమస్యపై ప్రత్యేక దృష్టి సారించిన వైఎస్సార్ సీపీ ప్రభుత్వం శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు చేపట్టింది. జలజీవన్ మిషన్ పథకం కింద కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఇంటింటికీ నీటి సరఫరా చేసేందుకు చర్యలు చేపట్టింది వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం. హర్ ఘర్ జల్ (ఇంటింటికీ మంచినీరు) పథకాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేసేందుకు ఒక్క డోన్ నియోజకవర్గానికి రూ.22.48. కోట్లు మంజూరయ్యాయి. పైలెట్ ప్రాజెక్టుగా డోన్ మండలంలోని కామగానికుంట్ల పంచాయతీలోని సోంపురం, దేవరబండ పంచాయతీలోని రేకులకుంట గ్రామాలు ఎంపికయ్యాయి. ఈ మేరకు చురుగ్గా సాగిన పనులు వందశాతం పూర్తయ్యాయి. సోంపురం, రేకులకుంట గ్రామాలలో రూ.28 లక్షల చొప్పున ఓవర్‌హెడ్ ట్యాంకులను 40వేల లీటర్ల సామర్థ్యంతో నిర్మించారు. సోంపురంలో రూ.23 లక్షలతో, రేకులకుంట గ్రామంలో రూ.11లక్షలతో పైపులైన్ ఏర్పాటు చేయడంతోపాటు ట్రయల్ రన్ విజయవంతంగా పూర్తి చేశారు అధికారులు.

వెల్లువెత్తుతున్న హర్షాతిరేకాలు

ఇంటింటికీ మంచినీరు పథకం కింద పైలెట్ ప్రాజెక్టుగా ఎంపికైన సోంపురం, రేకులకుంట గ్రామాల్లో పైప్‌లైన్ నిర్మాణం, ఇంటింటికీ కుళాయిల ఏర్పాటు, ఓవర్‌హెడ్ ట్యాంక్ నిర్మాణం పూర్తయ్యాయి. ఈ మేరకు ప్రజాప్రతినిధులతో కలిసిన అధికారుల బృందం ఆయా గ్రామాల్లో పర్యటించడంతోపాటు ప్రజలతో మాట్లాడి వివరాలు సేకరించారు. ఆయా గ్రామాల ప్రజల నుంచి హర్షాతిరేకాలు వెల్లువెత్తుతున్నాయి. ఏళ్లతరబడి నెలకొన్న నీటి సమస్యకు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చేపట్టడడంతో సోంపురం, రేకులకుంట గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించేందుకు అధికారులు సర్వం సిద్ధం చేశారు.



గ్రామంలో నిర్మించిన ఓవర్‌హెడ్ ట్యాంకు

ఏళ్లతరబడి నెలకొన్న సమస్య తీరింది



నేషనల్ హైవే 44కు అరకిలోమీటర్ దూరంలోని మా దేవరబండ గ్రామాన్ని గత పాలకులు చాలా నిర్లక్ష్యం చేశారు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చాక ఇంటింటికీ మంచినీటి కుళాయితో పాటు హైవే నుంచి రూ.50లక్షలతో తారు రోడ్డు నిర్మించారు. ఏళ్లతరబడి నెలకొన్న సమస్యలు తీరాయి. మంత్రి బుగ్గనకు కృతజ్ఞతలు.

–దుగ్గిరెడ్డి పద్మావతి, సర్పంచ్, దేవరబండ

కలలో కూడా ఊహించలేదు



గ్రామంలో చిరకాలంగా తిష్ట వేసిన మంచినీటి, రహదారి సమస్యలు పరిష్కారమవుతాయని కలలో కూడా ఊహించలేదు. మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి తమ సమస్యలు అర్థం చేసుకుని పరిష్కరించారు. చాలా సంతోషంగా ఉంది. అన్ని సౌకర్యాలను కల్పించినందుకు మంత్రి బుగ్గనకు ప్రత్యేక కృతజ్ఞతలు.

–దుగ్గిరెడ్డి మహేశ్వరమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు

మౌలిక వసతుల కల్పన అభినందనీయం



మా గ్రామం రేకులకుంట చిన్నదైనా వసతుల కల్పన అభినందనీయం. నీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించారు. గ్రామానికి అన్ని వసతులతో పాటు సమీప చెరువులను నింపి సాగునీరు అందించాలనే ప్రభుత్వ నిర్ణయాన్ని హర్షిస్తున్నాం. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో పాటు ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి సాయం మరువం.

– బెస్త శ్రీరాములు, రేకులకుంట.

లక్ష్యాన్ని సాధించాం



హర్ ఘర్ జల్ పథకం కింద రేకులకుంట, సోంపురం గ్రామాలను పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసి రేయింబవళ్లు పూర్తి చేశాం. అనుకున్న లక్ష్యాన్ని సిబ్బంది, ప్రజల సహకాంతో పూర్తి చేసినందుకు సంతృప్తిగా ఉంది. నియోజకవర్గంలోని మిగిలిన అన్ని గ్రామాలలో ఈ పథకాన్ని పూర్తి చేసి వాటర్ గ్రిడ్‌కు అనుసంధానం చేస్తాం.

– సతీష్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ, డోన్

ఏప్రిల్ 3న సామాజిక పింఛన్ల పంపిణీ

బనగానపల్లె : ప్రతినెలా ఒకటవ తేదీన అందజేసే సామాజిక పింఛన్ పంపిణీ నగదు వచ్చే నెల (ఏప్రిల్) 3వ తేదీ నుంచి అందజేయ చేయనున్నట్లు ఎంపీడీఓ శివరామయ్య తెలిపారు. ఏప్రిల్ 1, 2వ తేదీల్లో సెలవు దినాలు కావడంతో రెండురోజులు ఆలస్యం అవుతుందని, లబ్ధిదారులు ఈ విషయాన్ని గుర్తించాలని ఎంపీడీఓ సూచించారు.

నేడు కన్వీనర్ల సమావేశం

బనగానపల్లె: పట్టణంలోని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి స్వగృహంలో గురువారం ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అధ్యక్షతన నియోజకవర్గం గ్రామ సచివాలయాల వైఎస్సార్‌సీపీ కన్వీనర్లు, జేసీఎస్ కన్వీనర్లు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్లు సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా వైఎస్సార్‌సీపీ ప్రచార కార్యదర్శి సిద్ధంరెడ్డి రామ్మోహన్‌రెడ్డి తెలిపారు. ప్రభుత్వ పథకాల అమలు తీరు, ఆయా గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై చర్చిస్తారన్నారు. సమావేశానికి ప్రతి ఒక్కరూ తప్పక హాజరుకావాలని ఆయన కోరారు.

31న కబడ్డీ, బండలాగుడు పోటీలు

ప్యాపిలి: జలదుర్గం గ్రామంలో శ్రీరామనవమి సందర్భంగా ఈ నెల 31 వ తేదీ మహిళా కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. విజేతగా నిలిచి జట్టుకు రూ. 50 వేలు నగదు బహుమతి ఇవ్వనున్నట్లు తెలిపారు. రెండు, మూడు, నా లుగు, ఐదు, ఆరో స్థానాల్లో నిలిచిన జట్లకు వరుసగా రూ. 40 వేలు, రూ. 30 వేలు, రూ. 20 వేలు, రూ.10 వేలు, రూ. 5 వేలు చొప్పున బహుమతులు అందజేస్తున్నట్లు తెలిపారు. అలాగే ఏప్రిల్ 1వ తేదీ నాలుగు పళ్లలోపు వృషభాలకు బండలాగుడు పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. విజేతగా నిలిచిన వృషభరాజముల యజమాన్యాలకు వరుసగా రూ. 30 వేలు, రూ. 20 వేలు, రూ. 15 వేలు, రూ. 10 వేలు, రూ. 5 వేలు, రూ. 3 వేలు అందజేయనున్నట్లు తెలిపారు.

వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవం



పూజలు చేస్తున్న పోతిరెడ్డి కుటుంబ సభ్యులు

కొలిమిగుండ్ల: స్థానిక జమ్మలమడుగు జంక్షన్‌లో రిటైర్డ్ హెడ్‌మాష్టర్ పోతిరెడ్డి రామసుబ్బారెడ్డి సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కూలింగ్ మినరల్ వాటర్ ప్లాంట్‌ను బుధవారం సాయంత్రం ట్రస్ట్ చైర్మన్ పోతిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభోత్సవం చేశారు. అంతకు ముందుగా ట్రస్ట్ కార్యాలయం నుంచి వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన పారిశ్రామికవేత్తలు, నాయకులతో కలిసి ర్యాలీగా వచ్చారు. ఈసందర్భంగా వెంకటసుబ్బారెడ్డి మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా సేవా కార్యక్రమాలు కొనసాగించనున్నట్లు చెప్పారు. త్వరలోనే మండలంలోని అన్ని గ్రామాల్లో విడతల వారీగా ఆయా గ్రామాల పెద్దలతో చర్చించి శ్మశాన వాటికలను అభివృద్ధి చేసేందుకు నిర్ణయం తీసుకుంటామన్నారు. జూన్ 15న తమ తండ్రి జయంతిని పురష్కరించుకొని కొలిమిగుండ్ల ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ప్రముఖ గాయని మంగ్లీతో కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో నంద్యాల నంది మహీంద్రా ట్రాక్టర్ షోరూం ఎండీ బాచం నాగేశ్వరరెడ్డి, పోతిరెడ్డి శ్రీనివాసులరెడ్డి, అనంతపురం జిల్లా వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి వీఆర్ వెంకటేశ్వరరెడ్డి, మాజీ సర్పంచ్ పోరెడ్డి నారాయణరెడ్డి, సీనియర్ న్యాయవాది వెంకట తిమ్మారెడ్డి, పోరెడ్డి కృష్ణారెడ్డి, రామేశ్వరరెడ్డి, వీఆర్ లక్ష్మిరెడ్డి, ఇరిగెల ప్రతాప్‌రెడ్డి, తిరుమలరాజు పాల్గొన్నారు.

బాలికలు క్రీడల్లో రాణించాలి



మాట్లాడుతున్న దొనపాటి యాగంటిరెడ్డి

బనగానపల్లెరూరల్: బాలికలు అన్ని రంగాల్లో పురుషతో సమానంగా రాణించాలని యాగంటిపల్లె గ్రామ వ్యవసాయ సలహా మండలి చైర్మన్ బండిబ్రహ్మానందరెడ్డి, మానవత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు, పారిశ్రామికవేత్త దొనపాటి యాగంటిరెడ్డి సూచించారు. బుధవారం మండలంలోని యాగంటిపల్లె జెడ్పీహెచ్ ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో మండల స్థాయి బాలికల అంతర్ పాఠశాలల కబడ్డీ పోటీలు నిర్వహించారు. పోటీలను ప్రారంభించిన వారు క్రీడాకారులు ఉద్దేశించి మాట్లాడారు. మండలంలోని పసుపల, ఏపీ మోడల్ స్కూల్, యాగంటిపల్లె, బనగానపల్లె బాలికల ఉన్నత పాఠశాల, కేజీబీవీ పాఠశాలలకు చెందిన కబడ్డీ క్రీడాకారులు పాల్గొన్నారు. కార్యక్రమంలో స్కూల్ హెచ్ఎం అనితాజీవన్, వ్యాయామ ఉపాధ్యాయులు హరి,డోర్‌కాస్. లక్ష్మీ సరస్వతి, చిట్టెమ్మ, సిరాజిన్,పేరెంటి కమిటి చైర్మన్ విష్ణు మోహన్‌రెడ్డి, డీలర్ ప్రసాదరెడ్డి,ఉపాధ్యాయులు రాంపుల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల శుభ్రత పాటించాలి



పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

డోన్ : ప్రతిఒక్కరూ తమ ఇంటితోపాటు పరిసరాల శుభ్రత పాటించాలని మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ అన్నారు. మున్సిపాలిటీ ఆధ్వర్యంలో కమిషనర్ వెంకటేశ్వర్లు అధ్యక్షతన బుధవారం స్వచ్ఛ ఉత్సవ్ కార్యక్రమం నిర్వహించారు. కార్యాలయం నుంచి పట్టణ పురవీధుల గుండా పట్టణంలో అధికారులు, ఉద్యోగులు పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తూ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ తడిచెత్త, పొడిచెత్తను వేర్వేరుగా మున్సిపల్ సిబ్బందికి అందించి పరిశుభ్రతకు సహకరిస్తానని ప్రతి ఒక్కరూ ప్రతిన భూనాలని పిలుపునిచ్చారు. సింగిల్ యూజుడ్ ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించి గుడ్డ సంచుల వాడుతామని, బహిరంగ ప్రదేశాలలో మలమూత్ర విసర్జన చేయనివ్వమని అందరితో ఆయన స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్లు కొట్రికె హరికిషన్, జాకీర్ హుసేన్, ఏఈ జనార్దన్, శానిటరీ ఇన్స్పెక్టర్ సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిగత శుభ్రత పాటించాలి

బేతంచెర్ల: పట్టణంలోని శేషారెడ్డి ఉన్నత పాఠశాల్లో 1నుంచి10 అంగన్‌వాడీ కేంద్రాల కార్యకర్తల ఆధ్వర్యంలో బుధవారం పోషక పక్షోత్సవాలను నిర్వహించారు. పోషకాహారం ప్రయోజనాలను విద్యార్థులకు వివరించారు. వ్యక్తిగత శుభ్రత పాటించాలని సూచించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు మధురవాణి, శ్రీదేవి, అనూష, అరుణ,లక్ష్మిదేవి, విజయలక్ష్మి, గుల్జార్, నారాయణమ్మ పాల్గొన్నారు.

నేటి లేగదూడలే రేపటి పాడి పశువులు



మాట్లాడుతున్న డాక్టర్ రాజశేఖర్

బేతంచెర్ల: మండల పరిధిలోని బైనపల్లె, రహిమానుపురం గ్రామంలో పశుగణాభివృద్ధి, పశు సంవర్ధకశాఖ వారి ఆధ్వర్యంలో జాతీయ కుత్రిమ గర్భధారణ ద్వారా పుట్టిన లేగదూడల ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. మొర్రాజాతీ, ఒంగోలు, గిర్ జాతికి సంబంధించిన దూడలను ప్రదర్శించి, దూడల యజమానులకు బహుమతులు, కాల్షియం టానిక్‌లను అందజేశారు. ఈసందర్భంగా కర్నూలు, నంద్యాల జిల్లాల కార్య నిర్వాహకులు డాక్టర్ రాజశేఖర్ మాట్లాడుతూ నేటి లేగ దూడలే రేపటి పాడి పశువులు అని తెలిపారు. వెటర్నరీ ఏడీ వసంత లక్ష్మి మాట్లాడుతూ లింగనిర్ధారిత వీర్యం అందుబాటులో ఉందని, రూ, 1350 ధరకుగాను రైతు రూ.500 చెల్లిస్తే రెండు ఎదసూదులను వేయడం జరుగుతుందన్నారు.

రేపు సామాజిక తనిఖీ బహిరంగ సభ

కోవెలకుంట్ల: స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో శుక్రవారం మహాత్మగాంధీ జాతీయ ఉపాధి హామీ పథక సామాజిక తనిఖీ బహిరంగ సమావేశం ఏర్పాటు చేస్తున్నామని ఏపీఓ శ్రీవిద్య తెలిపారు. 2021 ఏప్రిల్ 1 నుంచి 2022 మార్చి 31వ తేదీ వరకు మండలంలోని 17 గ్రామ పంచాయతీల్లో ఉపాధి పథకం, పంచాయతీరాజ్, సర్వశిక్ష అభియాన్ కింద చేపట్టిన పనులు, సామాజిక భద్రతా పింఛన్ల పంపిణీపై 25వ తేదీ నుంచి గ్రామ సభలు నిర్వహించామన్నారు. గ్రామసభల్లో వెల్లడైన అంశాలను సామాజిక తనిఖీ బహిరంగ సమావేశంలో చర్చిస్తామని వివరించారు.

శ్రీరామ నవమి వేడులకు ఏర్పాట్లు పూర్తి

కొలిమిగుండ్ల: శ్రీరామ నవమి పర్వదినం సందర్భంగా వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు మండలంలోని రామాలయాల్లో నిర్వాహకులు ఏర్పాట్లు పూర్తి చేశారు. గురువారం పండుగ సందర్భంగా అంకిరెడ్డిపల్లె రామాలయంలో వైఎస్సార్‌సీపీ నాయకుడు కేపీ రామ్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున వేడుకలు నిర్వహించనున్నారు. ఆలయంతో పాటు కల్యాణ వేదికను ప్రత్యేకంగా అలంకరించారు.

డోన్ : స్థానిక వైఎస్ఆర్ నగర్‌లోని శివాలయంలో శ్రీరామనవమి సందర్భంగా గురువారం వేడుకలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు హరిస్వామి తెలిపారు. శివ మాలాధారుల ఆధ్వర్యంలో ఉదయం 10 గంటలకు ఆలయ ప్రాంగణంలో సీతారాముల కల్యాణాన్ని అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

నేడు సీతారాముల కల్యాణం

కోవెలకుంట్ల: స్థానిక మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలోని పలు కాలనీల్లో వెలసిన రామాలయాల్లో శ్రీరామనవమి పండుగ సందర్భంగా గురువారం సీతారాముల కల్యాణం అంగరంగ వైభవంగా జరగనుంది. పట్టణంలోని సంతపేట, గాంధీనగర్, సీతారామనగర్, శ్రీరామనగర్, గుద్దేటి వీధి తదితర ఆలయాల్లో శ్రీరామచంద్రమూర్తి, సీతామహాదేవి కల్యా ణ వేడుకలకు అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయి.

రాములోరి కల్యాణానికి ఆలయాలు ముస్తాబు

బనగానపల్లెరూరల్: శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని గురువారం సీతారాముల కల్యాణం వైభవంగా నిర్వహించేందుకు ఆలయాలు ముస్తాబవుతున్నాయి. మండలంలోని పలుకూరు, యనకండ్ల, నందివర్గం, బీరవోలు, టంగుటూరు, నందవరం, పసుపల, యాగంటిపల్లె, రామతీర్థం తదితర గ్రామాల్లోని ఆలయాల్లో ఏర్పాట్లు దాదాపు పూర్తయ్యాయి. మండల కేంద్రం బనగానపల్లె పట్టణంలోని శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం జీర్ణోద్ధరణ కమిటీ ఆధ్వర్యంలో శ్రీసీతారాముల కల్యాణం వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఉదయం 10.35 గంటలకు ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కల్యాణ మండపంలో శ్రీసీతారాముల కళ్యాణాన్ని వేదపండితుల ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. సాయంత్రంలో ఆలయంలో శ్రీషిర్డీ సాయి బాబా జెండా ఉత్సవం కూడా ఉంటుందని జీర్ణోద్ధరణ కమిటీ సభ్యులు తెలిపారు.



సీతారాముల కల్యాణానికి ఏర్పాట్లు చేసిన దృశ్యం

డోన్ టౌన్: శ్రీరామ నవమి పర్వదినం సందర్భంగా పట్టణ సమీపంలోని కోట్లవారి పల్లెలో వెలసిన శ్రీరాములదేవాలయంలో సీతారాములకు కల్యాణోత్సవం నిర్వహించనున్నట్లు గ్రామ పెద్దలు బుధవారం తెలిపారు. ఏప్రిల్ 1వ తేదీన స్థానిక కోట్లవారి పల్లెలో రాతి దూలం పోటీలు నిర్వహించనున్నారు. ఆరుపళ్ల ఎద్దులకు ఈ పోటీలు నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు. తెలుపొందిన వృషభాల యజమాన్యాలకు వరుసగా రూ. 50వేలు, రూ. 40వేలు, రూ. 30వేలు, రూ. 20వేలు, రూ.10వేలు చొప్పున బహుమతిగా అందజేస్తామని తెలిపారు.

బేతంచెర్ల : మండలంలో శ్రీరామనవమి ఉత్సవాలకు నిర్వహకులు ఆలయాలను ముస్తాబు చేశారు. ఆలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించారు. పట్టణానికి సమీపాన వెలసిన పలకచింతమాను ఆంజనేయస్వామి ఆలయంలో 30వ తేదీన 10:40 గంటల నుంచి 12 గంటల వరకు వేదపండితుల మంత్రోర్చనలు, భక్తజనుల మధ్య సీతారాములకు కల్యాణం నిర్వహించనున్నారు.



కొలువుదీరను సీతారాములు



ముస్తాబైన ఆంజనేయస్వామి ఆలయం



ప్రత్యేక కల్యాణ మండపం ఏర్పాటు చేస్తున్న దృశ్యం

మహిళ మృతి

బేతంచెర్ల: మండల పరిధిలోని సిమెంట్ నగర్ గ్రామంలో ఓ మహిళ ఫిట్స్‌తో మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. ఎస్ఐ శివశంకర్ నాయక్ తెలిపిన వివరాల మేరకు పత్తికొండ మండలం చందోలి గ్రామానికి చెందిన సునీల్ తో అస్పరి మండలం ముత్తుకూర్ గ్రామానికి చెందిన గిరిజ(25) 18 నెలల కిందట ప్రేమ వివాహం చేసుకున్నారు. ప్రేమ వివాహానికి తల్లిదండ్రులు ఒప్పుకుకోక పోవడంతో బేతంచెర్ల మండలం సిమెంట్‌నగర్‌కు వచ్చి సిమెంట్ పరిశ్రమలో సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ప్రసవం అనంతరం ఆమె ఫిట్స్ బాధపడుతూ ఉండేది. భర్త సునీల్ రోజుమాదిరిగా సెక్యూరిటీ డ్యూటీకి వెళ్లాడు. బుధవారం తెల్లవారుజామున వచ్చి చూసిలేపగా లేవలేదు. ఆసుపత్రికి తరలించగా వైద్యులు పరీక్షలు జరిపి అప్పటికే మృతి చెందిందని నిర్ధారించారు. విషయం తెలుసుకున్న పోలీసులు మహిళ మృత దేహాన్ని పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం బనగానపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. భర్త ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

ఆధునిక టెక్నాలజీతో బ్యాంకింగ్ సేవలు

డోన్ టౌన్: ఆధునిక టెక్నాలజీతో ఈ కామర్స్ పద్ధతులతో బ్యాంకింగ్ రంగంలో అనేక ప్రయోజనాలు ఉన్నాయని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్స్‌పాల్ భారతి అన్నారు. స్థానిక కళాశాలలో రెండు రోజులుగా వాణిజ్య, గణాంక శాస్త్రంలో నూతన ధోరణిలు అంశంపై కళాశాల వాణిజ్య విభాగం అధిపతుల ఆధ్వర్యంలో జాతీయ వెబినార్ నిర్వహించారు. తెలంగాణ, కర్ణాటక, ఉత్తరప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాల నుంచి వివిధ విశ్వ విద్యాలయాల ప్రొఫెసర్లు వివిధ అంశాలను విశదీకరించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్స్‌పాల్ బెంజిమన్ రాజు, ఐక్యూసీ కో ఆర్డినేటర్ డాక్టర్ స్వరూపరాణి,వాణిజ్యపు విభభాగ అధిపతి డా.కృష్ణవేణి,అధ్యాపకులు,బందికె రాజు, రామకృష్ణుడు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య సూత్రాలు పాటించాలి

బనగానపల్లెరూరల్: ప్రతిఒక్కరూ ఆరోగ్య సూత్రాలు పాటించాలని, చిరుధాన్యాలతో కూడిన ఆహారం తీసుకుంటే ఆరోగ్యంగా ఉంటారని టంగుటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శివశంకరుడు సూచించారు. బుధవారం పోషణ్ పక్వాడా వారోత్సవాల్లో భాగంగా భానుముక్కల అంగన్‌వాడీ కేంద్రం-1లో సూపర్ వైజర్ సాలమ్మ, చిట్టెమ్మల ఆధ్వర్యంలో గర్భిణులు, బాలింతలకు ఆరోగ్య పరీక్షలు చేసి పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. డాక్టర్ శివశంకరుడు మాట్లాడుతూ జొన్న, సజ్జ, కొర్ర, రాగులువంటి పోషకాలు ఉన్న ఆహారాన్ని తీసుకుంటే రక్తహీనత రాదన్నారు. కార్యక్రమంలో సచివాలయం ఏఎన్ఎం నాగలక్ష్మీ, ఎంఎల్‌హెచ్‌పీ పద్మావతి అంగన్‌వాడీ వర్కర్లు నాగమణి, భ్రమరాంబ, లక్ష్మీప్రసన్నదేవి, ఉమామహేశ్వరి, వహీదా, బాలీశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.



వైద్య పరీక్షలు చేస్తున్న మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శివశంకరుడు

కంటి వెలుగు పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

డోన్ : జగనన్న కంటివెలుగు పథకాన్ని పేద, మధ్య తరగతి ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ ఆసుపత్రి ఆప్తాలమిక్ అసిస్టెంట్ సావిత్రి అన్నారు. స్థానిక ప్రభుత్వాసుపత్రిలో జగనన్న కంటి వెలుగు కింద బుధవారం పేదలకు ఉచితంగా కంటి వైద్య పరీక్షలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతిరోజు ప్రభుత్వాసుపత్రికి 40 నుండి 50 మంది వరకు కంటివైద్య పరీక్షల కొరకు వస్తుంటారన్నారు. కంటివైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి వారం రోజుల తర్వాత ఉచితంగా ప్రభుత్వం కంటి అద్దాలను పంపిణీ చేస్తుందన్నారు. కార్యక్రమంలో కంప్యూటర్ ఆపరేటర్ భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.



కంటివైద్య పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

పది పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలి

కొలిమిగుండ్ల: పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలని రామ్‌కో సిమెంట్ సీనియర్ వైస్‌ప్రెసిడెంట్ రెడ్డినాగరాజు సూచించారు. కంపెనీ సామాజిక బాధ్యత కింద ఏప్రిల్ 3 నుంచి పది పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో బుధవారం కొలిమిగుండ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మోడల్ స్కూల్, కస్తూర్బా, పెట్నికోట, చింతలాయిపల్లె, కనకాద్రిపల్లె ఉన్నత పాఠశాలల విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్‌లు, పెన్నులు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ ఉన్నత చదువులకు వెళ్లాలంటే పది పరీక్షలు చాలా కీలకమన్నారు.



విద్యార్థులకు ఎగ్జామ్ కిట్ అందజేస్తున్న దృశ్యం